★★★★★★★★★★★★★★★★★★★★★

(స్కెచ్)

# "కల చెదిరింది"

—బి. రవికుమార్

★★★★★★★★★★★★★★★★★★★★★

ప్రకాశ్ ని ఆలోచనలు భంధించాయి

అతని మనస్సు ఒంటరిగా ఉన్న ప్రవీణచుట్టు తిరుగుతుంది. ఒక్కసారి అతనిహృదయం పులకరించింది ఆ పేరు మనస్సులో రాగానే ప్రవీణ చిరునవ్వు మొహం కనిపిస్తుంది. ఆ గులాబిరేఖల్లాంటి పెదాలు కదిలినప్పుడు తను ఈ లోకాన్నే మరిచిపోతాడు.

ప్చ్ ఒక్క సారయిన మాట్లాడె భాగ్యంకలగలేదు, ఊహుఁ అలా అనుకొంటె కాదు ఎల్లాగయిన పరిచయం చేసుకోవాలిఎలా? ఎప్పుడు మౌనంగా ఉంటుంది ఎవ్వరితో మాట్లాడదు. అఁ నోట్స్అడిగితె ఛ విలన్ ని చూసినట్లు చూస్తుందేమొ మరిఎలా??

అఁ ఇంకొ నెలలో కాలేజి ఎలెక్షన్స అవుతాయి. అప్పుడు ప్రెసిడెంట్ షిప్ కి నిలబడిగెలిస్తె ఇంకేంఉంది, ఏ లెక్చరర్ పైన కంప్లైంట్స్ఇస్తూనె వుంటారు గర్ల్స ప్రెసిడెంట్ కి, అప్పుడు ప్రవీణ కూడా రావొచ్చు ఇదీ సాధ్యంకాదు అసలు ప్రవీణగర్ల్స్తోనె మాట్లాడదు ఇంకా నా మొహానికి కంప్లైంట్స ఎక్కడ్నించి తెస్తుంది మరెలా???

వాళ్ళ ఇల్లెక్కడుందొ కనుక్కొని. అక్కడే ఏదయినా రూందొరికించుకొని పరిచయం చేసుకొంటె, వాళ్ళబాబు రాజనాలయితె ఇంకేంవుంది ప్చ్! లాభంలేదు అదృష్టం కలిసిలేదు. ఛ అలాఅనుకొంటె ఎలాఆలోచించాలి...

అఁప్రవీణకెవరయిన తమ్ముడు కాని అన్నకాని ఉన్నాడేమొ వాళ్ళద్వారా నయినా......... బాబోయి వాళ్ళన్నయ్య ఏ నెల్లూరు కాంతారావయితె ఇంకేంఉంది, ఉస్మానియా హాస్పెట్లల్లో ఆరునెల్లు అగుస్తు పడిఉండాలే. ఓహో అన్నిటికి చిక్కులె ఇంకెలా????

ఇలాచేస్తే వాళ్ళింటిదగ్గఱ ఇల్లు దొరికించుకొని అమ్మని పిలుపించుకొని ప్రవీణతల్లితో (కాబోయో అత్తయ్య) తో పరిచయం చేయించుకొని...... అమ్మాయి వాళ్ళమ్మ ఏ సూర్యకాంతమొ అయితె ఇంకేంఉంది రోకలితో వచ్చడి చేసేస్తుంది.

ఛ,ఛ,ఛ ఇంత పిరికివాణ్ణిగా కూడా ఉండకూడదు, ప్రవీణఅడ్రెస్ పై ఓలవ్ లెటర్ వ్రాసేస్తే, ఇది పూర్తిగా సినిమా ఫక్కిలాగా ఉంటుంది, ఛ ఇంతవరకు అమ్మకు ఉత్తరం వ్రాయలేకపోయాను, నాకే బోడికవిత్వంరాదు. నేనే ఒక కవి నయితె లిటరేచర్ లో నోబెల్ప్రైజ్ కొట్టేసెవాడ్ని ప్రవీణఅందాన్ని వర్ణించి ప్చ్ ఇంతవరకు లైఫ్ లో ఏఅడ్వెంచర్ చేయలేకపోయాను ప్రేమించి పెళ్ళి చేసుకొందామన్నా, పోని నాభావంతా వర్ణిస్తు పవీణకొలెటర్ వ్రాస్తే......

బాబోయి వాళ్ళ మాఁవయ్యా ఏ పోలీస్ ఇన్స్పెక్టరయితె చక్కా అత్తారింటికి తీసుకెళ్ళతాడు నా బాధ మర్చిపోవడానికి, హుఁ! లాభంలేదు.

అఁ మర్చేపోయాను మాఁవయ్య కూతురు మీనాక్షిని పెళ్ళి చేసుకొంటూవాలేదా నిర్ణయాన్ని పంపమన్నాడు .........

ఒక్కసారి మీనాక్షి కళ్ళముందు కదిలింది. ఎప్పుడు మావయ్య దగ్గరికెళ్ళినా ఎంతోప్రేమతో మాట్లాడుతుంది చెప్పినవన్ని చిటికెలోచేస్తు ఎంతోమురిసిపోతుంది మీనాక్షి ఆ వేదన నిండిన కళ్ళెదురయ్యాయి, ఛ తనెంత ద్రోహంచేస్తున్నాడు మీనాక్షికి......

ఒక్కసారి కలంతీసుకొని కార్డుపై "నేను మీనాక్షిని వివాహం చేసుకొంటాను" అని వ్రాసేసాడు. ★

---

సీరియల్ నవల

## "ఆరాధన"

ప్రఖ్యాత నవలా రచయిత్రి

శ్రీమతి పోలకోడేటి వరలక్ష్మిగారి

అమూల్య రచన

చుక్కానిలో

త్వరలో

మొదలుపెడుతున్నామని

తెలియచేయటానికి

సంతసించుచున్నాము

—సంపాదకుడు